# కనుక క్షమించండి!

పాలడుగు వెంకటేశ్వరరావు



మోహన్రావు నన్ను కలవటమే ఈ కథకు కారణం. నేను ఒక సాయంత్రం బజారుకు వెళ్తావుంటే వెనుకనించి ఎవరో పేరు పెట్టి పిలిచారు తిరిగిచూసి ఆశ్చర్యపోయాను మోహన్రావు ఆదరాబాదరాగా వచ్చి నన్ను కలిసాడు అతను ఈ వూరొచ్చి పది రోజులయిందట బెజవాడ నుంచి అతనికి ఈ వూరు ట్రాన్స్ఫరయిందిట! కాసేపు మాట్లాడాక–

'సెలవు'మీటప్పటికి ఇన్నాళ్ళు పట్టింది మిమ్మల్ని కలుసుకోవాలని అనుకుంటు వున్నాను. మీ అడ్రసు నాకు తెలీదు ఇంతకీ మీరు ఎక్కడ వుంటున్నారు? చెప్పండి' అన్నాడు ఆప్యాయంగా చెప్పాను.

'రేపు ఇంటికొచ్చి కలుస్తాను. మాట్లాడుకుందాము వస్తా' అని చెప్పి వెళ్లిపోయాడు

మోహనరావు బెజవాడలో వుంటువున్నప్పుడు ఒక మిత్రుడి ద్వారా అతనో పరిచయమయింది అప్పుడు అతను వర్తమాన రచయిత ఎంతో వుషారుగా, ఆప్యాయంగా ఎన్నో కబుర్లు చెప్పాడు; సాహిత్యానికి సంబంధించిన కొన్ని విషయాలు మాట్లాడుకున్నాము. మేము ఆ తర్వాత ఒకసారి రచయితల సభలో మరోసారి కలుసుకున్నాము.

ఆ రెండు రోజులు అతను నన్ను వదలిపెట్టలేదు. 'గురూగారూ! గురూగారూ! అంటూ నా వెనకాల్నే తిరిగాడు అప్పుడే నేను వర్తమాన సాహిత్యపు తీరు తెన్నుల గురించి పేపరు చదివాను. అది విని మోహనరావు నన్ను ఎంతో మెచ్చుకున్నాడు. 'గొప్పగా గుద్దారు సార్' అంటు మెరుస్తు వున్న కళ్లతో తెగ పొగడాడు. అప్పుడు నేను చదివినదాని సారాంశం ఇది.

'సాహిత్యము ఒక కళ. అది సమాజాన్ని ప్రతిబింబించాలి. సాంఘిక సమస్యలకి అద్దం పట్టి చూపి పరిష్కార మార్గాన్ని సూచించాలి. అన్యాయాన్ని వేలెత్తి ఖండించాలి. దరిద్రుల, బాధాతప్తుల, కన్నీళ్లు తుడిచి ఓదార్చాలి. అలాకాక నేలవిడిచి అది వూహాలోకాల్లో, గగనవీధుల్లో విహరించినట్టయితే అది సమాజానికి ఒక మత్తు మందులాగ అవుతుందేగాని అది తన ధ్యేయాన్ని ఏ మాత్రం నెరవేర్చదు. ఆ విధంగా అది నిరుపయోగమే అవుతుంది. నిజమే.

అయితే కళ అన్నది ఒక శక్తిమంతమయిన సాధనం. దానికి కొన్ని వుండవల్సిన విలువలు వుంటాయి. ఆ విలువల్ని నిలుపుకున్నప్పుడే అది కళగా రాణిస్తుంది - బలంగా తన ప్రభావాన్ని చూపించుతుంది. అప్పుడే అది తన కర్తవ్యాన్ని నిర్వర్తించగల అవకాశం వుంటుంది మానవ శ్రేయస్సే ఆ కర్తవ్యం.

సాహిత్యానికి ధ్యేయాలు వుండాలి–సామాజిక శ్రేయస్సుని గురించిన లక్ష్యాలు వుండాలి.

ఈ సమాజమూ, దాని సమస్యలూ అనాదిగా వుంటూనే వున్నాయి. అయితే, కాలంతో పాటు సమాజపు తీరు తెన్నులు అనేకమయిన మార్పులు చేర్పులకి గురవుతూ వస్తున్నాయి. వివిధమయిన పరిణామాలు చెందుతువున్నాయి. అందువేతే ఒకనాడు ఈ సమాజము ఎదుర్కొన్న సమస్యలు ఈనాడు లేవు. ఈనాడున్నవి రేపుంటాయని నమ్మకం లేదు. అందుచేత ఈ సామాజిక శ్రేయస్సునుగురించి ఒక కళ నెరవేర్చదల్చుకున్న బాధ్యతలు ఒక కాలానికి నిర్దేశింపబడటానికి వీలులేదు. అలాగ జరిగితే ఆ ప్రయోజనం కేవలం తాత్కాలికమయినట్టే. అందుచేత శాశ్వతమయిన విలువల్ని గురించిన ఆలోచన అవసరం.

తన విలువల్ని విస్మరించి కేవలం ప్రచారానికి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చిన రోజున ఏ కళయినా తన అస్తిత్వాన్ని కోల్పోవడం తధ్యం. అప్పుడు అది తన లక్ష్యాన్ని నెరవేర్చ

జాలని నీరసస్థితిని అందుకుంటుంది; కేవలం ప్రచారంగానే వుంటుంది.

ఇజాలు తాత్కాలికమయినవి. నిజాలే కళకి ప్రాతిపదిక అవాలి. కనుక ఇజానిజాల్లో ముడిపడిన తాత్కాలికమయిన లక్ష్యాలనేగాక శాశ్వతమయిన గమ్యానుద్దేశించిన మానవ శ్రేయస్సు కోసమే మన సాహిత్య కృషి జరగటం, ఆ సాహిత్యం తన విలువల్ని నిలుపుకొనటం చాలా ముఖ్యం...'

ఈ ప్రతిపాదనని కొంతమంది హర్షించారు. అయితే - కేవలం ఇజాల్నే అంటిపెట్టుకున్న చాలామంది మొహం అదోకలాగ పెట్టుకొన్నారు.

నేను నా వుద్దేశాల్ని అలాగ వెల్లడించడం వలన నేను చాలామంది మిత్రులనుంచి దూర




అజీర్ణం వల్ల మీరు భయపడుతున్నారా?

హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకొని - తిరిగి తినడం ప్రారంభించండి




సి జె హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు 600 002,
కలకత్తా 700 001



మీకు సంతానం లేదా?



[illegible]

ఉచిత వివరములకు
శ్రీ నాగార్జున మూలిక కుటీరం
తెనాలి 2.



ఏ బిడ్డ సంతోషంగా ఉండాలంటే




అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్ ఇవ్వండి

బిడ్డ ఆపకుండా ఏడుస్తూ ఉంటే జీర్ణశక్తి బాగా లేదేమో! పాపకి అమృతాంజన్ లిమిటెడ్‌వారి గ్రైప్‌మిక్స్చరు ఇవ్వండి. నులినొప్పి, వాయువు, అజీర్ణం పళ్లువచ్చే కాలంలో ఇబ్బందులు త్వరగా తగ్గి పోతాయి బిడ్డ ఇంకా సంతోషంగా ఉంటుంది
అమృతాంజన్ లిమిటెడ్


## .... కనుక క్షమించండి !

మయినానని ఆ తర్వాత నాకు అర్థమయింది.

ఇది గత విషయం.

మర్నాడు సాయంత్రం అనుకున్నట్లుగానే మోహనరావు వచ్చాడు.

అప్పటికి వెంకటకవి, కృష్ణమూర్తి, రంగాచారి అక్కడ్నే వున్నారు. వాళ్ళు నా మిత్రులు. మా వెంకట కవి కొన్ని కావ్యాలు రాసాడు. కృష్ణమూర్తి కథకుడు. అతని కథలు పుంఖాను పుంఖాలుగా పత్రికల్లో వస్తున్నాయి. రంగాచారి నవలా రచయిత. అందర్నీ మోహనరావుకి పరిచయం చేసాను. అయిదుగురం టీ త్రాగి చాలాసేపు మాట్లాడు కున్నాం. అనేక విషయాలు చర్చించు కున్నాము. అప్పుడే మోహనరావుకి ఒక ఆలోచన వచ్చింది – 'స్నేహ సాహితి' అన్న చిన్న సంఘం నెలకొల్పు కున్నాము. వీలయి నంత తరచుగా కలుసుకుని 'సాహిత్యాన్ని గురించి చర్చించుకోవటం, పరస్పరావగాహన ఆ సంఘం లక్ష్యాలుగా ఏర్పరచుకున్నాము. తరచు కలుసుకోవటం మొదలు పెట్టాము. ఆ తర్వాత మా సంఘంలో ఔత్సాహికు లయిన రచయితలు మరికొందరు చేరారు.

వాళ్ళల్లో 'రాత్రశ్రీ' ఒకరు.

'రాత్రశ్రీ'ని మోహనరావు తీసుకొచ్చాడు. అతను కొన్ని 'ఆకలి కవిత'లు రాసాడట. చాలా వుత్సాహంగా ప్రారంభించబడిన, మా సంఘంలో ఆ తర్వాత తర్వాత ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. కాలం గడిచిన కొద్దీ అవి మరింత పెరిగేయి.

రాత్రశ్రీకి వెంకటకవికి వాదనలు ప్రారంభ మయి చివరికి అవి తగూలాటలుగా మారాయి. పరసం అరసమయింది చివరికి. మా గొడవకి టౌను హాలు దద్దరిల్లేది!

వెంకటకవి, రంగాచారి, కృష్ణమూర్తి ఒకవైపూ—వాళ్లవైపున కొందరు.

మోహన్రావు, రాత్రశ్రీ మరొకవైపూ —వీళ్ల వయిపున కొందరు.

నేను అటూ ఇటూ సర్దుటానికి తంటాలు పడేవాణ్ణి. ఒకసారి –

'నీ బూజు కవిత్వం ఎవడు చదువుతాడు?' అన్నాడు రాత్రశ్రీ దురుసుగా.

'నీ ఆకలి రాతలు ఎవడిక్కావాలి?' అంత దూకుడుగాను అన్నాడు వెంకటకవి.

'అలా అనకు. దేని విలువ దానిదే. 'అన్నీ కావాల్సిందే' అన్నాను.

'చెప్పావులేవయ్యా. నీ ఫార్ములా కథలూ నువ్వూ' విరుచుకుపడ్డాడు రాత్రశ్రీ.

'అయితే నీ పేదరపులే కథలా ?!' అరిచాడు రంగాచారి.

'నీ నల్లమందు నవలలూ నవలలేనా ?'

'అయితే వినండయ్యా, రాత్రశ్రీగారి రాతలున్నూ, మోహనరావుగారి గిలుకులున్నూ మాత్రమే అచ్చుమయిన సాహిత్యం. ఎందుకంటే వాటిల్లో స్లోగన్సు ఎక్కువ. వినండి. తరించండి.' వెంకటకవి ఎత్తిపొడిచాడు.

వెంకటకవీ, రాత్రశ్రీ జుట్లు పట్టుకున్నారు. మిగతావాళ్లు వుద్రేకపడ్డారు.

వెంకటకవి పంచె వూడిపోయింది. రాత్రశ్రీ చొక్కా చిరిగిపోయింది' అలిసిపోయి ఇద్దరూ బూతులు కూసుకున్నారు. గోల గోలగా అయింది.

వాతావరణం భీభత్సంగా మారిపోయింది.

అంతలో —

'ఆగండి' అన్న మధురస్వరం వినపడింది.

అందరూ తల ఎత్తి చూసారు. ప్రశాంతత అలముకుంది. గంభీరత చోటు చేసుకుంది. పంతొమ్మిదేళ్ల నవలామణి గుమ్మంలో నవ్వుతూ నిలబడి వుంది

'అందరికీ నమస్కారం, నా పేరు నాగేశ్వరి. ఈ వూళ్లో 'స్నేహ సాహితి' అన్న సంస్థ వుందనీ అందులో పలు రకాల రచయితలు సాహిత్యాన్ని వండుతూ వడ్డిస్తూ వున్నారనీ తెలిసి వచ్చాను. నా అదృష్టంకొద్దీ ఇక్కడ టౌనుహాల్లో అందరి దర్శనం అయింది...'

'చాల సంతోషం. దయచేయండి'—వెంకటకవి పంచ సర్దుకుని ఆహ్వానించాడు.

నాగేశ్వరి వచ్చి కూర్చుంది.

'బహుశా మీకు తెలుసనుకుంటాను. నా నవల్సు రంగశ్రీ, భజశ్రీ, కాకాశ్రీ మొదలైన పత్రికలన్నింటిల్లోను ఏక కాలంలో ధారావాహికంగా వస్తున్నాయి.'

'అవునవును !' మోహనరావు మెరిసే కళ్లతో అన్నాడు. జెలసీ వలన రంగాచారి మొహం మాడిపోయింది. కృష్ణమూర్తిలో వుత్సాహం పొంగింది.

'మరో మూడు నవల్సు సినిమావాళ్ళు కొనుక్కున్నారు. మరో నాలుగు రాతలో వున్నాయి. ఇంకోమూడు పత్రికల వాళ్ళ

## .... కనుక క్షమించండి !

దగ్గర రెడీగావుండి ప్రింటయి దేశంమీద పడటాన్కి సిద్ధంగా వున్నాయి.' అంది నాగేశ్వరి.

'అబ్బ !' నోరు వెళ్ళబెట్టాడు మోహనరావు.

'అపర శారదాదేవి!' గొణిగాడు వెంకటకవి

'మీ అందర్నీ కలుసుకొని, భావాల్ను వడపోసుకుని స్నేహమాధురిని పంచి మిమ్మల్ని అర్థం చేసుకోవాలని ఆశపడి వచ్చాను. నాకు చాలా ఆనందంగా వుంది.'

'నిజం. నిజం !' మాకూ ఆనందంగా వుంది శ్రీమతి నాగేశ్వరిగారూ...'

'శ్రీమతి కాదు కుమారి...' అంటు నవ్వింది నాగేశ్వరి. అందరు ఆరాధన పూర్వకంగా నవ్వారు. అంతలో వాతావరణం అంతగా మారిపోయింది !

నిముషాల్లో బిస్కట్లూ, టీ వచ్చాయి. కాలం తెలీకుండానే గడిచిపోయింది. కుమారి నాగేశ్వరి చెప్పింది. తనకి కలలో సరస్వతీదేవి కనపడి చెప్పిందట. సంఘం చాలా దీనమయిన స్థితిలో వుందట. ఆ సంఘాన్నుద్ధరించ

## యువతరం

విజయవాడ కె. బి. ఎన్. కళాశాలలో బి. ఏ. చదువుకుంటున్న వై. పి. రాధాకృష్ణరాజు విరామం దొరికినప్పుడల్లా లైబ్రరీకి వెళ్తుంటాడు. నా లెడ్జ్ కోసం తత్ సంబంధమైన ఇంగ్లీషు పుస్తకాలు చదువుతాడు.



ఈతనికి సినీ తారల్ని చూడాలని లేదు. "మన జాతీయ క్రీడ క్రికెట్" అనే ఈ విద్యార్థికి దానిగురించి పేపర్లలో చదవడమేగాని ఎక్కువగా తెలియదు. ఫుట్‌బాల్, టేబిల్ టెన్నిస్ ఆటలు ఆడతానని చెప్పాడు. అమ్మాయిల్ని ఏడిపించే అలవాటులేదు. సినిమాలు చూడడం, స్నేహితులతో కాలక్షేపం చేయటం ఈతని హాబీలు. పెద్ద చదువులు చదివి మంచి వుద్యోగం సంపాదించాలన్నదే ఈతని ముఖ్య ఆశయం.

టాన్కి తను నడుం కట్టుకోవాలందట 'అందుకనెకష్టపడి నవల్సు రాసేస్తున్నానండి. నా నవల్సులో అన్నీ భార్యాభర్తల సమస్యలు, కుటుంబ నియంత్రణ సమస్యలు, యువతీ యువకుల ఆంతర్యాలు, ఆదర్శాలు త్యాగాలు ఇలాటివన్నీ గుచ్చి చొప్పిస్తున్నాను. అడపాదడపా ఇంపాలా కార్లు, పెద్ద పెద్ద మేడలు దాసదాసీలు, జమీందార్లు ఇవన్నీ వుంటాయి. అబ్బ. ఎంత రాసినా ఎన్ని నవల్సు రాసినా తృప్తి లేదండి. నాకే కాదు. పాఠకులకీ, పత్రికలకీ, పబ్లిషర్సుకీ ఎవరికీ తృప్తిలేదండి. సప్లయిచేస్తున్న కొద్దీ డిమాండు తెగ పెరిగిపోతూవుంది ! అంటూ నీర్సంగా మొహం పెట్టింది. పెట్టి కాసేపాగి 'పూల్సండి' అంది.

'ఎవరు ?' అన్నాడు కృష్ణమూర్తి విచారంగా. రాత్రశ్రీ ఆత్రంగా చూసాడు.

'అబ్బ. నాకే నండి. ఆ మాత్రం తెలియదూ ?' అని విసుక్కుంది నాగేశ్వరి.

కొందరిలో అప్పటికి కొత్త పతిపాదనలు చోటు చేసుకున్నాయి. మోహనరావు బయటపడ్డాడు, చివరికి.

'రెండురోజులుంటారా?' — ప్రశ్నించాడు మోహనరావు.

'వుండండి. ప్లీజ్.' — అభ్యర్థన. వెంకటకవిది.

'లేదు. లేదు. అర్జంటుగా వెళ్లిపోవాలి. మా తాతకి వంట్లో బాగోకపోతే చూసిపోదామని వచ్చాను. నేను వచ్చేసరికి ఆయన్ని మద్రాసు తీసుకుపోయారని తెల్సింది. చెప్పాగదా. నాల్గు నవల్సు రాతలో వున్నాయి. అవి త్వరగా పూర్తిచేయకపోతే చంపుకుతింటారు.'

'అదిగాదండి'

'ఏదిగాదు' తీవ్రంగా చూసింది నాగేశ్వరి. మోహనరావు కొద్దిగా జంకాడు.

'రేపు పెద్దసభ జరిపి మీకు సన్మానం చెయ్యాలనుకుంటున్నాం. దయచేసి రెండు రోజులు మా కోసం...'

బ్రైము సెన్సుగూర్చి నిష్ఠూరంగా మాట్లాడి చివరికి ఒప్పుకుంది,ఆమె.

ఆమెను హోటల్లో దించే — ఏర్పాట్లు చూడటాన్కి వెళ్లాడు మోహనరావు, ఆమె వెనుకనే.

'ఇక తదుపరి కార్యక్రమంగూర్చి ఆలోచించాలి ' అన్నాడు రాత్రశ్రీ.

'ఏమిటది ?'

'అదే. ఫండ్సు'. యాంత్రికంగా తల లూపారు చాలామంది.

అందరూ వుత్సాహంగా రంగంలోకి దిగారు. నిముషాలమీద కొంత డబ్బు పోగయింది. మిగలాది వూరిమీదపడి పోగు చేయటాన్కి 'బాచ్' తయారయింది.

వాళ్ళు అటువెళ్లాక వెంకటకవి నిట్టూర్చాడు బరువుగా.

'ఏమిటి బాబు. తాపమా ?' అన్నాడు రంగాచారి.

'తాపంగాదు, నా మొహం. ఇదంతా చూస్తే నా వళ్ళు మండుతోంది.'

'ఎందుకు ?'

వెంకటకవి విషయ వివరణ చేశాడు గద్గద స్వరంతో.

ఆమధ్యన వెంకటకవి రాసిన ఒక కావ్యానికి బహుమతి వచ్చింది. ఒకసారి రంగాచారి రాసిన నవలొకటి ప్రైజు తెచ్చుకుంది. కృష్ణమూర్తి రాసిన ఒక కథ దీపావళి పోటీలో ఎన్నికయింది. ఇవన్నీ వారికి కొన్ని సంస్థలవారు ప్రదానం చేసారు.

ఆ సందర్భాలన్నింటిలోనూ నేను ఒక ప్రతిపాదన చేసాను. కాని విపరీతమయిన అపోజిషన్ ఎదురయి ఆ ప్రతిపాదనలు నీరు గారి పోయాయి, అప్పుడు. రాతశ్రీ తీవ్రంగా అడ్డుకున్నాడు. వెంకటకవి ఏం రాశాడు? పాత చింతకాయ పచ్చడీ—ఆముదమున్నూ.

రంగాచారి నవలవలన ఎవరికి ప్రయోజనం నల్లమందువంటి ఫార్ములా నవల.

## .... కనుక క్షమించండి !

కృష్ణమూర్తి రాసింది ఏం కథ? డొక్కు సెంటిమెంటలిజం. ప్చ్. ఇవన్నీ 'కాకా'లవల్ల వచ్చాయి. అంటు ఆ విమర్శలు చాలా తీవ్రంగా వచ్చాయి. మెజార్టీ అపోజిషన్ వచ్చింది, సభ్యుల్నుంచి.

'అప్పుడు అంత ఇదిగా పోరాడిన ఘనులు ఏ కారణంచేత ఇపుడు నాగేశ్వరికి సన్మానం చేస్తామని ఎగుర్తున్నారు?' రాతశ్రీకి, మోహన్రావుకి బుద్ధి వుందా అని?'

'ఈ నాగేశ్వరి నవల్సు సమాజాన్ని ఉద్ధరిస్తున్నాయా?'


'నాకు తెల్సు. అవి అన్నీ స్టీరియోటైపు. అయినా అన్నీ చలామణీ అవుతున్నాయి· అది మన ఖర్మ.'

'అవును. వాటికే డిమాండు వుంది.'

'ఏం డిమాండు? నా బొంద. ఆడది రాసింది గనుక గ్లామర్!'

'అవునయ్యా. వాళ్ళే రాస్తున్నారు. చదివేదీ వాళ్ళే. సప్లయి అండ్ డిమాండ్. ఆ ముగ్గురికీ సర్ది చెప్పటం నాకు కష్టమయింది ఇపుడు 'స్నేహసాహితి'లో మెజార్టీ వాళ్లదే. పదవులు వాళ్లవే. మనం వద్దని మడిగట్టుక్కూర్చున్నా వాళ్ళు ఆగరు. పోనీండి. జనప్రవాహంతోపాటు మనమూ డెమాక్రసీ — అన్నాను.

'అయితే అంతేనంటావా?' అన్నారు కోపంగా.




'కాక మరేమిటో చెప్పండి.' అన్నానని నావయిపు చురచురా చూసి చివరికి మొహాలు చిన్నవిగా పెట్టుకుని బిక్కమొహం వేశారు వాళ్ళు.

ఆ మర్నాడు 'స్నేహసాహితి' తరఫున కుమారి నాగేశ్వరి సన్మానసభ వైభవోపేతంగా జరిగింది. చేర్మనుగారు అధ్యక్షులు. రాతశ్రీ, మోహనరావులు అంతా తమ బుజాన వేసుకుని కార్యక్రమం నడిపించారు.

పట్టుచీర, పెట్టుబడి, పూలహారం, సమర్పణా, ప్రశంసోపన్యాసాల పరంపరలమధ్య కార్యక్రమం వైభవంగా జరిగింది.

కొద్ది రోజుల్లోనే ఆ కార్యక్రమ విశేషాలు ఫోటోలు పత్రికల్లో వచ్చాయి. ఆసందర్భంలో అపుడు జరిగిన స్నేహసాహితి సమావేశంలో పెద్ద ఘర్షణే జరిగింది.

చివరికి వెంకటకవి, కృష్ణమూర్తి, రంగాచారి కళ్ళుతుడుచుకుని స్నేహసాహితి సభ్యత్వానికి రాజీనామా ఇవ్వటాన్కి సిద్ధపడ్డారు. బతిమాలి వాళ్ళని ఆ ప్రయత్నం నుంచి విరమింపచేసేటప్పటికి నాకు నీరసం వచ్చింది.

అప్పుడే పోస్టుమాను వచ్చి ఒక బరువైన కవరు మరో వుత్తరం తెచ్చి రాతశ్రీకి ఇచ్చి సంతకం పెట్టించుకుని వెళ్ళాడు. ఉత్తరం చించి చదువుకున్న రాతశ్రీ నీరసపడిపోయి దాన్ని మోహన్రావుకి అందించేడు. ఆది చదువుకొని గాభరాగా నాకు తెచ్చి చూపించాడు మోహన్రావు.

అది రిజిష్టరు నోటీసు·

కుమారి నాగేశ్వరి అన్న ప్రఖ్యాత రచయిత్రి మా 'స్నేహసాహితి'కి ఇచ్చిన పరువునష్టం దావాకి సంబంధించిన నోటీసు. హైదరాబాదు నించి వచ్చింది.

కుమారి నాగేశ్వరి అన్న పేరుగల అసలు సిసలు ప్రఖ్యాత నవలా రచయిత్రి అయిన తను వుండగా, తన పేరు ప్రతిష్ఠల్ని వుపయోగించుకొని మరొక నాగేశ్వరి అన్న దొంగ రచయిత్రికి సన్మానంచేసి పేపర్లోవేసి తనకి మానసికమయిన, ఆర్థికపరమయిన నష్టాన్ని కలిగించినందుకుగాను, డామేజెస్ రావాలని కోరుతూ మా స్నేహసాహితి మీద వేసిన దావాకి సంబంధించిన నోటీసు అది! ఏమిటి అంటు నా దగ్గరకి వచ్చిన వెంకటకవికి అది అందించాను అది క్రమంగా అందరూ అందు

# వారఫలం

మహేష్

**21-5-1976 శుక్రవారం మొదలు**
**27-5-1976 గురువారం వరకు**

**మేషం:—** మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. వారంమధ్యలో చికాకులు యేర్పడతాయి. వ్యాపారంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. స్త్రీలకు- కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

**వృషభం:—** అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. వారం ఆఖరులో శ్రమకలుగుతుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు చికాకులు యేర్పడతాయి.

**మిధునం:—** వృత్తివ్యాపారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు— బంధు మిత్రులను కల్సుకొంటారు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:—** మీ తాలూకు మనుషులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

**సింహం :—** ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం మధ్యలో ప్రయాస కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది ఆందోళనకు గురి కాగలరు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

**కన్య :—** మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. వ్యాపారంలో పాటివారి పోటీ పెరుగుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి స్త్రీలకు- ఆరోగ్య బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

**తుల:—** వృత్తిలో మీ ప్రయత్నాల ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వారం ఆఖరులో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:—** ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొహమాటాలు తగవు ప్రయాణాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

**ధనుస్సు :—** వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది. అనుకూలమైన వార్తలను వింటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. స్త్రీలకు— బంధు మిత్రులను కల్సుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

**మకరం:—** మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**కుంభం :—** వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది, ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు- కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

**మీనం :—** మీ తాలూకు వస్తువులు పోవచ్చును. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్త్రీలకు- ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

## రాలిన ముత్యాలు

......శ్రీ సోమసుందర్......

త్రోలేవాడు భటాచోరని తెలిసినా
కిమ్మనకుండా బరువులులాగే ఎద్దులాగ
చంద్రుడు వట్టి మట్టిదిబ్బని తెలిసినా
గ్రహణంనాడు విడుపుస్నానం చేస్తుంది,
— సంప్రదాయం !

## ....కనుక క్షమించండి !

కుని విషయాన్ని అవగతం చేసుకున్నారు. ఇంతలో రాత్రి ఆ రెండో వుత్తరాన్ని చదువుకుని సర్కులేటు చేసాడు. అది నాదాకా వచ్చాక చదివాను.

...స్నేహసాహితి సభ్యులందరికీ —

వందనాలు.

మీతో నేను తమాషాకి ఆడిన చిన్న నాటకం గొప్పగా రక్తి కట్టింది. కేవలం పరిచితురాలినయిన నేను రచయిత్రిని కాను అయితే నా పేరూ నాగేశ్వరే. నేను నటిని. నాటకాల దాన్ని. ఆ మధ్యన మీ వూళ్లో ఒక కిరాయి నాటకాన్ని ఆడటాన్కి వచ్చినపుడు ఒకాయన అన్నారు. అక్కడ స్నేహసాహితి అన్న సంస్థ వుందనీ అందులో సభ్యులు ఎప్పుడూ పిచ్చి వాదనలు పెట్టుకొని కీచులాడుకుంటూ వుంటారనీ ఒకరికొకరికి ఏ మాత్రమూ పడదనీ — తమాషా అన్పించి చూద్దామని వచ్చాను. నిజంగా అలాగే వున్నారు మీరందరూ.

ఉత్తమ సాహిత్యాన్ని సృష్టించి సమాజానికి దారి చూపించవలసిన మీరు — సాహితీ పరులు—అటువంటి పరిస్థితిలో వుండటం విచారకరం. 'స్నేహసాహితి'లో స్నేహంలేదు సాహిత్యం అవగాహనాలేదు. ఇటువంటి మీ నుంచి సమాజం ఏం ఆశించాలి ?! ఆచరణ లేని అపభ్రంశరాతలు ఎవరికి కావాలి ? ఆలోచించండి.

అదట్లా వుంచితే — నా వలన మీకు చాల ఇబ్బంది కలిగివుండాలి. నన్ను క్షమించమని అడగటం కనీస ధర్మంగా తలచి ఈ వుత్తరం రాస్తున్నాను. కనుక క్షమించండి.

ఇట్లు
నా గే శ్వ రి.

చిరునామా — ఇవ్వలేదు.

అది చదివి తలెత్తి చూసాను.

అందరూ నిశ్శబ్దంగా నావంకే చూస్తున్నారు-నా స్నేహసాహితీ సహచరులు.